
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 280 | బుధవారం 30 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-





# సింగపూర్ పర్యటన విజయవంతం

## విజయవాడ చేరుకున్న సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, జూలై 30)**

పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయి బుధవారం విజయ వాడ చేరుకున్నారు. మంత్రులు నారా లోకేష్ , పి.నారా యణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. - మిగతా2లో

## పెట్టుబడులు పెట్టండి.. అవకాశాలు అందుకోండి

ఏపీలోని వివిధ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలంటూ చంద్రబాబు ఆహ్వానం

సింగపూర్ పర్యటనలో దిగ్గజ సంస్థలు, ప్రముఖ బ్యాంక్ ప్రతినిధులతో సీఎం వరుస భేటీలు






# బాధితుల పక్షాన పోలీసులు నిలబడాలి

### అట్రాసిటీ కేసుల విషయమంలో నిర్లిప్తంగా ఉండకూడదు

### .. ఎస్సీ కమిషన్ చైర్మన్ శామ్యూల్ జవహర్



**(అంకుశం, అమరావతి, జూలై 30):**

దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా - మిగతా2లో

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### మతోన్మాద శక్తుల నుంచి అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**అనంతపురం రూరల్**

అనంతపురం రూరల్ మండలంలో సోమల్ దొడ్డి దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని కొన్ని రోజుల క్రితం ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ఆవిష్కరణ కార్యక్రమానికి రాలేనందువలన ఈరోజు సోమల్ దొడ్డి దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి - మిగతా2లో

# రేపు జగన్ నెల్లూరు పర్యటన

## ఆంక్షలు విధించిన పోలీసులు

**(అంకుశం, అమరావతి, జూలై 39):**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం నెల్లూరులో పర్యటించనున్నారు. ఇందులో భాగంగానే మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ములాఖత్ ద్వారా కలిసిన అనంతరం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో ఆయన, కుటుంబ సభ్యులతో జగన్ మాట్లాడనున్నారు. గురువారం ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి నెల్లూరు చేరుకుంటారు, అక్కడ జిల్లా కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ములాఖత్ ద్వారా కలిసి, అనంతరం కాకాణి కుటుంబ సభ్యులతో మాట్లాడతారు. అక్కడినుంచి నెల్లూరు సుజాతమ్మ కాలనీకి చేరుకుని మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో ఆయన, కుటుంబ సభ్యులతో మాట్లాడతారు. అనంతరం అక్కడి నుంచి తిరుగు పయనమవుతారు.



# తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం

- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారు
- ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదు



**అనంతపురం**

ఏపీలో మద్యం వ్యవహారంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తప్పు చేస్తే తప్పకుండా అరె స్టవుతారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. మద్యం స్కామ్‌లో సింగిల్ టెండర్‌తో ఒకరే సప్లై చేశారని పేర్కొన్నారు. ఆన్‌లైన్ క్యాష్ పేమెంట్లు ఎందుకు తీసుకోలేదంటూ - మిగతా3లో

# సింగపూర్ పర్యటన విజయవంతం

-మొదటిపేజీ తరువాయి

ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గత పాలకుల చర్యల కారణంగా ఏపీ సింగపూర్ మధ్య దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించటంలో ముఖ్యమంత్రి సఫలీకృతం అయ్యారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులు మళ్లీ ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేలా చేయగలిగారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.



**నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు**

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

**ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా**

మొత్తం పర్యటనలో సింగపూర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. పర్యటన ముగించుకుని స్వదేశానికి బయల్దేరిన సీఎం చంద్రబాబుకు సింగపూర్ లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన బసచేసిన హోటల్ కు తరలి వచ్చిన స్థానిక తెలుగు ప్రజలు.. వీడ్కోలు పలికే సమయంలో జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు సింగపూర్ లోని తెలుగు ప్రజలు చూపిన అత్మీయతకు, ప్రేమాభిమానాలకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# పెట్టుబడులు పెట్టండి.. అవకాశాలు అందుకోండి

**(అంకుశం, అమరావతి, జులై 30):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ పార్కుల్లో 30-35 శాతం ఐటీ పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు.

**డాల్ఫిన్ సిటీ... బొటానికల్ గార్డెన్**

మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలతో వెళ్తున్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్-%వావీదీజ% మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు చేయబోతున్న డ్రోన్ సిటీ, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు.

**ఎంఎస్ఎంఈలు... ఏపీఐఐసీ... జాయింట్ వెంచర్లు**

పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న టెమాసెక్ హోల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో డెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హోల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలపై నిఘా




**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో బయటపడిన నకిలీ సంతానోత్పత్తి కేంద్రం స్కామ్ తీవ్ర సంచలనంగా మారింది. దానితో రాష్ట్రంలో సంతానోత్పత్తి సేవలందిస్తున్న పలు కేంద్రాల(ఫెర్టిలిటీ సెంటర్స్ ) పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి వివిధ అంశాలకు సంబంధించి ఒక సమగ్ర నివేదికను అందించాలని ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ కేంద్రంగా సంతానోత్పత్తి సేవలందిస్తున్న ఒక ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. జిల్లా స్థాయిలో ఆసుపత్రుల స్థాపనకు డిఎమ్ హెచ్ఓ లు ( డిస్ట్రిక్ట్ హెల్త్ అండ్ మెడికల్ ఆఫీసర్స్ అనుమతులు మంజూరు చేస్తారుతదనంతరం నిర్వహణ నియమాల మేరకు పని చేసే విషయాన్ని కూడా డిఎమ్‌హెచ్‌ఓలు పర్యవేక్షించి, నియమాలను ఉల్లంఘించే ఆసుపత్రులపై తగు చర్యలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారుఅధికారిక సమాచారం మేరకు రాష్ట్రంలో పని చేస్తున్న సంతానోత్పత్తి కేంద్రాల సంఖ్య , గూగుల్ ద్వారా వెతికినపుడు వచ్చిన ఫర్టిలిటీ సెంటర్ల సంఖ్యలో వ్యత్యాసమున్నట్లు ప్రభుత్వానికి తెలిసింది. రాష్ట్రంలో డిఎమ్‌హెచ్ఓ లు మొత్తం ఎన్ని కేంద్రాలకు అనుమతులి చ్చారు, అనుమతులు లేకుండా ఎన్ని పనిచేస్తున్నాయి, 2024-25 లో ఆయా జిల్లాల్లో ఎన్ని కేంద్రాలను పరిశీలించారు, లైసెన్స్ లేకుండా పనిచేస్తున్న కేంద్రాలు ఎన్ని తేలాయి, ఆయా ఫర్టిలిటీ సెంటర్ల పనితీరుపై ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి, వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు , ఎన్ని కేంద్రాలకు అనుమతులు నిరాకరించారు, నియమాలమేరకు ఈ ఫెర్టిలిటీ సెంటర్లు పనిచేసేలా చూడటానికి ఏమి చేపట్టారు అనే అంశంపై సమగ్ర నివేదికను అందించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు ఎన్ టీ అర్ జిల్లా డి ఎమ్ హెచ్ ఓ విజయవాడలో పనిచేస్తున్న యూనివర్సల్ హెల్త్ కేర్ సెంటర్ పై తమ బృందంతో కలసి తనిఖీకి వెళ్లగా ఆ కేంద్రం మూసి ఉన్నట్లు డి ఎమ్ హెచ్ ఓ డా. సుహాసిని మంత్రి కార్యాలయానికి తెలిపారు. అక్రమాల ఆరోపణలతో అరెస్ట్ అయిన డా. నమ్రత పేరిటనే యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ మంజూరు అయిందని, తనిఖీ సమయానికి ఈ సెంటర్ సిబ్బంది ఎవరు లేకుండా మూసి ఉండటం అనుమానాలకు దారి తీస్తోందని, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపడతారని డిఎమ్ హెచ్ ఓ తెలిపారు. జరుగుతున్న పరిణామాలతో రాష్ట్రంలో ఎన్ని నకిలీ సంతానోత్పత్తి కేంద్రాలు ఉన్నాయో అన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది. అయితే పూర్తిస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ ఫెర్టిలిటీ సెంటర్లపై రైలు తీసుకుంటామని వైద్యశాఖ హామీ ఇస్తోంది.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

-మొదటిపేజీ తరువాయి

పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పోడవడానికి దేశంలో ఒక పెద్ద ప్రయత్నం జరుగుతుందన్నారు.... దేశవ్యాప్తంగా లౌకికవాదులు ప్రజాతంత్ర వాదులు కుల సంఘాల నాయకులు వామపక్ష భావజాలం కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజలు వేల సంఖ్యలో కులాలు, మతాలు, వివిధ భాషలు మాట్లాడేవారు మనందరం సమైక్యంగా ఉన్నామంటే దానికి ప్రధానమైన కారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగాన్ని మార్చే దాంట్లో ప్రయత్నం జరుగుతుందన్నారు.. కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు ప్రజాతంత్ర వాదులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.. దేశంలో మహిళలపైన దళితులపైన చిన్నారుల పైన దాడులు హత్యాచారాలు ఆపాలని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున రాప్తా నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ సింగనమల నియోజకవర్గం కార్యదర్శి కత్తి నారాయణస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి అనంతపురం రూరల్ మండల కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి నరేష్ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ నాయకులు దుర్గాప్రసాద్ ఆనంద్ మంజునాథ్ చందు సమీర్ నరసింహులు రామంజి సుంకయ్య చాందు తదితరులు పాల్గొన్నారు

## బాధితుల పక్షాన పోలీసులు నిలబడాలి

-మొదటిపేజీ తరువాయి

వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ చైర్మన్ గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అప్లై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తింగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ కేసులు వస్తున్నాయన్నారు.

## తప్పు చేస్తే జగన్ అరెస్ట్ కావడం ఖాయం



-మొదటిపేజీ తరువాయి

ఆయన సందేహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకర్లతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చిట్ చాట్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాయలసీమలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. టమోటాకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ సైతం రాయలసీమకు రానుందని చెప్పారు. రాయదుర్గంలో సాగయ్యే వంకాయకు రుచి బాగా ఉంటుందన్నారు. అలాగా టమోటా రైతులు కూడా విభిన్నంగా పండించేందుకు ట్రై చేయాలని చెప్పారు. రెండో పంట వరి వేయకుండా వేరే పంట వేస్తే రైతులకు మేలు జరిగే అవకాశముందన్నారు. అయితే అనంతపురంలో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ రావడం మంచి పరిణామమని పేర్కొన్నారు. క్వినోవా మంచి రేటు ఉండడంతో కొంత మంది క్వినోవా వేస్తున్నారు. కానీ మన దగ్గర అది పనికి రాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అభిప్రాయపడ్డారు. చిత్తూరు పాడి రైతులకు మంచి ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొంత మంది పాడి పరిశ్రమని శాసిస్తున్నారని ఆరోపించారు. ఇక బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న ప్రాంతాల్లో గొడవలు రావడమనేది సహజమన్నారు. తెలుగుదేశం పార్టీతో తమకు సహజ సిద్ధమైన పొత్తు ఉందని గుర్తు చేశారు. మరోవైపు ఇక్కడి ప్రజలు రెండు మైండ్ సెట్లతో ఉన్నారన్నారు. వారి మైండ్ సెట్ మార్చాల్సిన అవసరం అయితే లేదని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆయన పర్యటిస్తున్నారు. ఆ క్రమంలో ప్రస్తుతం ఆయన రాయలసీమలో పర్యటిస్తున్నారు. మంగళవారం కర్నూలు జిల్లాలో ఆయన పర్యటించారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ తప్పదని ఆయన స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## జగన్ లో మార్పు ఏంటో

**విజయవాడ :** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ నేతలతో సమావేశం అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన నుదుటన బొట్టుతో రావడం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. పూజల్లాంటివి ఏమైనా చేసిన తర్వాత పురుషులు ఇలా బొట్లు పెట్టుకుంటారు. లేకపోతే ఆలయానికి వెళ్లినప్పుడు పెట్టుకుంటారు. ఇతర సందర్భాల్లో పెట్టుకోవడం తక్కువ. కానీ అలా ఆలయానికి లేదా పూజలు చేసి రావడం ఉండదు. అందుకే ఆయన బొట్టు ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. పీఏసీ భేటీలో జగన్ కీలక ప్రకటనలు చేశారు. పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగినా వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చునని తెలిపారు. తగిన ఆధారాలను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చునని కంప్లైంట్ ఆటోమేటిగ్గా మన డిజిటల్ సర్వర్‌లోకి వస్తుందన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులను పరిశీలిస్తామని.. ఫిర్యాదులను పరిశీలించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని భరోసా ఇచ్చారు. చంద్రబాబు ఏదైతే నాటారో అదే చెట్టవుతుందని.. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్టీ సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. ఇదే సాంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. మిథున్‌రెడ్డి అరెస్ట్ బాధాకరమని.. రాష్ట్రంలోని అంశాలకు మిథున్‌రెడ్డికి ఏం సంబంధం ఉందన్నారు. మిథున్ రెడ్డి తండ్రి పెద్దిరెడ్డి ఆ శాఖను చూడలేదని.. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. చంద్రబాబు కంట్లో చెవిరెడ్డి నలుసులా మారాడని.. అందుకే తప్పుడు కేసు పెట్టి చెవిరెడ్డిని అరెస్ట్ చేశారన్నారు. చెవిరెడ్డి కొడుకును కూడా జైల్లో పెట్టాలని కుట్ర పన్నారన్నారు. నందిగం సురేష్ సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగారు -గట్టిగా ప్రశ్నిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కాకాణిపై కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. ఇప్పుడు మళ్లీ మాజీ మంత్రి అనిల్‌పై తప్పుడు కేసు పెట్టారన్నారు. లేని అక్రమాలు చూపి తప్పుడు కేసులు పెడుతున్నారు - పార్టీలో క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారని ప్రజల తరపున ప్రశ్నించకుండా చేయాలనేదే బాబు ఉద్దేశమని జగన్ అన్నారు. రాష్ట్రంలో అసలు పరిపాలనే కనిపించడం లేదన్నారు. సూపర్ సిక్స్ సహా ఏ హామీ అమలు చేయలేదని.. పాలనలో ఘోర వైఫల్యం చెందారు కాబట్టే ఈ తప్పుడు కేసులు అని ఆరోపించారు. మాజీ మంత్రి రోజాపై తీవ్రంగా దుర్భాషలాడారు.. బీసీ మహిళ, జడ్పీ ఛైర్ పర్సన్ హారికపై

# ధర్మవరం ప్రజలు సమస్యలు తీర్చడమే లక్ష్యం

- పార్టీ శ్రేణులకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచన
- బత్తలపల్లిలో మీ సమస్య-మా బాధ్యతను ప్రారంభించిన శ్రీరామ్





**అంకుశం న్యూస్ ధర్మవరం జూలై 30:** మనం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామని.. అలాంటప్పుడు పూలహారాలు, శాలువాలు వంటి వాటితో హడావుడి చేయవద్దని పార్టీ శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఆయన మీ సమస్య-మాబాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో పాల్గొనేందుకు వెళ్లగా నాయకులు, స్థానిక ప్రజలు పూలహారాలు వేసేందుకు వచ్చారు. అయితే తాము మీ సమస్యలు తెలుసుకునేందుకు వచ్చామని.. వాటిని పరిష్కరించిన తర్వాతే వీటిని స్వీకరిస్తామన్నారు. ఆ తర్వాత గ్రీవెన్స్ లో పాల్గొని ప్రజల సమస్యలను విన్నారు. ఎక్కువగా నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, తల్లికి వందన అందలేదని వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి..అది ఎవరి దృష్టికి వెళ్లాలన్నది చూసుకోవాలని నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటి గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అవి మంజూరైన వెంటనే మీ ఇంటి వద్దకే మా నాయకులు తెచ్చి ఇస్తారని చెప్పారు. చాలా మంది శ్రీరామ్ సమాధానంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను నాయకుడే బాధ్యత తీసుకోవాలన్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని.. వీటిలో కొన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉన్నాయన్నారు. అలాంటి వాటిని కచ్చితంగా ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరికొన్నింటికి స్థానికంగానే పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు...

# పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి..

## - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

**అంకుశం న్యూస్ అనంతపురం ,జూలై 30:** జిల్లా వ్యాప్తంగా అర్హులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసేక్రమంలో క్షేత్రస్థాయిలో అవసరమైన మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు సన్నద్ధం కావాలని జిల్లాఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సంబంధిత అధికారులు చేపట్టవలసిన చర్యలపై పలు సూచనలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పథకం ద్వారా లబ్ధిదారులకు ఆగస్టు 1నఉదయం 7 గంటలకు పంపండి ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. దీనికై నేటినుంచి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని అలాగే పెన్షన్లు పంపిణీ కోసం ఈరోజు సాయంత్రం లోగా బ్యాంకు నుంచినగదును ఉపసంహారణలు (విత్ డ్రా) చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎల్ డి ఎం ప్రత్యేక చొరవ తీసుకొని బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మరి ముఖ్యంగా లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి వారికి పెన్షన్లు అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని ఇందులో భాగంగా నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకొని పెన్షన్లను పంపిణీచేయాలనిఆదేశించారు. ఏవైనా కారణాల చేత పెన్షన్లు పంపిణీ కానీయెడల అలాంటి అన్ పెయిడెడ్ పెన్షన్లను రెండు రోజుల్లో బ్యాంకుకు తిరిగి కట్టాలన్నారు. కొత్తగా చేరిన డి .డి. ఓ లు ఆయా బ్యాంకు ఖాతాల్లో డి.డి.ఓ యొక్క నమూనా సంతకాలను ఆయా ఎంపీడీవో మరియుమున్సిపల్ కమిషనర్లు నవీకరించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం



2,8 0,811 అర్హత గలిగిన పెన్షనర్లు కాగా దీనికై సుమారు రూ.124.99 కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల సమస్యల పరిష్కారానికి కేశినేని శివనాథ్ కృషి

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో ఎంపి కేశినేని శివనాథ్ కీలక భేటీ
- సానుకూలంగా స్పందించిన గడ్కరీ, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు ఆదేశాలు

**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 30:** : విజయవాడ పార్లమెంట్ పరిధిలోని జాతీయ రహదారుల విస్తరణ, సబ్‌వేస్‌లు, సర్వీస్ రోడ్ల ఏర్పాటు కు ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. కేంద్ర రోడ్లు, రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తో పార్లమెంట్ లోని ఆయన కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడలోని ప్రధాన రహదారుల సమస్యలు, లోపాలు, అలాగే ప్రజల ప్రయాణ భద్రతకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో చర్చించి నాలుగు అంశాలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి వినతి పత్రాలు అందజేశారు.

విజయవాడ- హైదరాబాద్ మధ్య జాతీయ రహదారి మార్గాన్ని మెరుగుపరచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ రహదారి NH-65లోని Km 238o000 (విజయవాడ వెస్ట్రన్ బైపాస్) నుండి Km 270o500 (పున్నమి ఘాట్, భవానీపురం) వరకు మొత్తం 33 కిలోమీటర్ల పొడవు గల మార్గాన్ని ఆరు లైన్లుగా విస్తరించాల్సిన అవసరం గురించి వివరించారు. ఎన్.హెచ్.ఎ.ఐ సంస్థ Km 40o000 నుండి Km 270o500 వరకు 6 లైన్ల విస్తరణకు డి.పి.ఆర్ సిద్ధం చేస్తోందని..ఆ ప్రతిపాదన ప్రకారం 6 లైన్ల ప్రణాళికను Km 238o000 వరకు మాత్రమే పరిమితం చేయడం వల్ల, భవిష్యత్తులో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురుకావటంతో పాటు,ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మేరకు, Km 40o000 నుండి Km 270o500 వరకు మొత్తం Km -65 మార్గాన్ని 6 లైన్ల విస్తరణలో భాగంగా చేర్చాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. విజయవాడ వెస్ట్ బైపాస్ రహదారి ప్యాకేజీ 3 (పెద్దావుటుపల్లి - గొల్లపూడి)లో రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం గురించి కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి వివరించారు.

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన కాజా -గుండుగోలాను విజయవాడ బైపాస్ ప్రాజెక్టు నాలుగు ప్యాకేజీలుగా విభజించగా ప్యాకేజీ 3లో మాత్రం రెండు వైపులా సర్వీస్ రోడ్లను కల్పించలేదని తెలియజేశారు. ఈ రహదారి పల్లె ప్రాంతాలను విజయవాడ నగరానికి, రాజధాని అమరావతికి కలిపే దారిగా పనిచేస్తోందని తెలిపారు . ఇక్కడి ప్రజలు వ్యవసాయ వాహనాలతో, బుల్‌కార్టతో తరచూ ప్రయాణిస్తుంటారు. ఆ వాహనాలతో హైవే



ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. అందువల్ల సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయించాలని కోరారు.

ఎంపి కేశినేని అభ్యర్థనలపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే ఎన్ హెచ్ ఏ ఐ అధికారులకు ఆదేశాలను జారీచేశారు. సమస్యలు పరిష్కరించేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఎంపి కేశినేని శివనాథ్ కి భరోసా ఇవ్వటం జరిగింది.
.

# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

## జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్.

**అంకుశం న్యూస్ పుట్టపర్తి జూలై 30 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టి. ఎస్. చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి విశిష్టత స్థాయిలో పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయు పట్టు అయినా పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ చేతన్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి దాటి వెళ్లి చదువుకొనే స్కూల్ విద్యార్థులకు లైఫ్ జాకెట్స్ పంపిణీ చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్

## మంత్రి సుభాష్ చొరవతో ఏళ్ల తరబడి ఉన్న చదువుల కష్టాలుకు మోక్షం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 30:** చదువుకునే విద్యార్థులకు లైఫ్ జాకెట్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్.. విద్యార్థులకు లైఫ్ జాకెట్లు ఏంటి... మత్స్యకారులకు.. సముద్రం గోదావరిలో వేటకు వెళ్లే వారికి కదా లైఫ్ జాకెట్లు అవసరం.. అని అనుకుంటారు సాధారణంగా.. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో ఏళ్ల తరబడి విద్యార్థులు చదువుకునేందుకు పడుతున్న కష్టాలకు ఎట్టకేలకు ఉపశమనం కలిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లా పి.గన్నవరం మండలానికి చెందిన లంకల గన్నవరం గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ఎంతో ముఖ్యమైన సేవా కార్యక్రమం మంగళవారం సాయంత్రం మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రతి రోజు అయోధ్యలంక నుంచి సుమారు 50 మంది విద్యార్థులు గోదావరి నదిని పడవలో దాటి లంకల గన్నవరం హై స్కూల్‌కి వచ్చి చదువుకుంటున్నారు. వరదల కాలంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు ప్రాణ భయంతో తప్పని పరిస్థితుల్లో బిక్కు బిక్కు మంటూ హైస్కూల్ కు హాజరై చదువు సాగిస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతున్నా ఏ ఒక్కరూ వారి కోసం ఆలోచించే నాధుడే కరువయ్యారు. విద్యార్థులు పడుతున్న కష్టం మంత్రి సుభాష్ దృష్టికి వచ్చింది. తక్షణం స్పందించిన మంత్రి వారి ప్రాణ భద్రతకు హాని కలగకుండా రూ.60 వేలు వెచ్చించి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 50 లైఫ్ జాకెట్లు సమకూర్చారు. ఈ లైఫ్ జాకెట్లను మంగళవారం లంకల గన్నవరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, కూటమి పార్టీ నాయకుల సమక్షంలో లైఫ్ జాకెట్లు మంత్రి సుభాష్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంత్రి సుభాష్ విద్యార్థుల భద్రతపై చూపిన శ్రద్ధకు, చదువుకు ఇచ్చే ప్రాధాన్యతకు విద్యార్థులు, సిబ్బంది, గ్రామ ప్రజలు మంత్రి సేవాగుణాన్ని ప్రస్తుతించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సుభాష్ ను శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, ఓటమి పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి సుభాష్ కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చదువుకునే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎన్ని కార్యక్రమాలు చేయడానికి అయినా తాను ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు నా మన రాంబాబు, డొక్కా నాగబాబు, సంసాని పెద్దిరాజు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, ఎంఈఓ కోన హెలీనా, తాసిల్దార్ సాయి పల్లవి, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రాణభద్రతకు గల చొరవ, నేటి యువత భవిష్యత్తుపై చూపిస్తున్న నిబద్ధతకు ఈ సంఘటన ప్రతీకగా నిలిచింది అనటం అతిశయోక్తి కాదు.

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని శ్రీ చైతన్య పాఠశాలలో మొక్కలు నాటిన సుబ్బారెడ్డి ఏ.జి.యం

**అంకుశం ప్రతినిధి అనంతపురం జూలై 30:** మొక్కలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని చైతన్య స్కూల్స్ ఏజియం సుబ్బారెడ్డి బుధవారం అనంతపురం కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి ఏజియం మాట్లాడుతూ... మొక్కలు నాటే కార్యక్రమం సామాజిక చైతన్యాన్ని కలిగించేదని, ఇందులో భాగస్వాములమై పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యత నిర్వహిద్దామన్నారు. నేడు మనం నాటే ప్రతి మొక్క భావితరాలకు ఆక్సిజన్ అని అన్నారు. చెట్లు మానవ మనుగడకే కాకుండా ఇతర జీవుల ఆవాసానికి కూడా ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలసి చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సు%శ్%, డీన్లు సిరాజుద్దీన్, చిరంజీవి, ఏవో గోపాల్, అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్, విద్యార్థులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.



# మైనర్ బాలికను గర్భవతిని చేసిన మార్గదర్శి ఫౌండేషన్ స్కూల్ సెక్రెటరీ జయరాజు అరెస్ట్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 30:** రాయవరం మండలం మాచవరంలో మైనర్ బాలికను గర్భవతిని చేసిన మార్గదర్శి ఫౌండేషన్ స్కూల్ సెక్రెటరీ జయరాజు అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ చెప్పారు. నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామన్న ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి తెలిపారు. ఈసందర్భంగా ట్రైనీడిఎస్పీ మాట్లాడుతూ... తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు తమ పిల్లల మానసిక పరిస్థితిని గమనించాలని విద్యాసంస్థల్లో శక్తి టీం ల ద్వారా అవేర్నస్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తామని ఇటువంటి సంఘటనలు ఎటువంటి అనుమానాలుఉన్నా, ఇటువంటి సంఘటనలు జరిగినట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ట్రైనీ డిఎస్పీ ప్రదీప్తి అన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ ప్రదీప్తి తో పాటు మండపేట రూరల్ సీఐ దొరరాజు, రాయవరం ఎస్సై డి.సురేష్ బాబు పాల్గొన్నారు.

## వడ్రంగి కార్మికులకు సమస్యల పరిష్కారానికి
# కృషి చేస్తా-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

- వడ్రంగి కార్మికులకు అండగా ఉంటా.. ఆదుకుంటా..
- ఏ సమస్య వచ్చినా నేరుగా నాకు ఫోన్ చేయండి
- కార్మికుల సంక్షేమానికి నా తొలి ప్రాధాన్యత




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 30:** రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే వడ్రంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్(వడ్రంగి)అసోసియేషన్ 8వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవసభ అమలాపురం వాసర్ల గార్డెన్స్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వడ్రంగి మేస్త్రిలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానన్నారు. ఏ కార్మికుడికి కష్టం వచ్చినా నేరుగా తనకు ఫోన్ చేయవచ్చని నిండు సభలోనే తన ఫోన్ నెంబర్ను కార్మికులకు ఇచ్చారు. వడ్రంగి పని చక్కటి వృత్తి నైపుణ్యంతో కూడుకున్నదని, పనికి తగిన వేతనం, వారి జీవన విధానం మెరుగు పడేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలలనుండి, ఆయా జిల్లాల,మండలాల అధ్యక్షులు హాజరై నూతన అధ్యక్షుడి, కమిటీ కార్యవర్గ సభ్యులును ఎన్నుకొని ప్రమాణస్వీకరాలు చేశారు. రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాటికొండ రంగబాబు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గణాల సత్యసాయి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ దృష్టికి వడ్రంగి కార్మికులు, మేస్త్రులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సుభాష్ ప్రభుత్వ పరంగా కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. వడ్రంగి మేస్త్రుల అసోసియేషన్ కు ఉమ్మడి జిల్లాలో భవనం ఉండేదని, కోనసీమ జిల్లాలో కూడా కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరటంతో వడ్రంగి అసోసియేషన్ బిల్డింగ్ మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కార్మికుల విజ్ఞప్తి మేరకు వడ్రంగులకు ప్రత్యేక కార్పొరేషన్ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.

## బీసీలకు లకు చట్టసభ లలో 44% శాతం
# రిజర్వేషన్ల కోసం బిజెపి పార్టీ తీర్మానం చేయాలి

- ఆగస్టు 3 న జరిగే బహుజనుల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానం.
- రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పోతుల నాగరాజు విజ్ఞప్తి

**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 30:** బీసీలకు చట్టసభలలో 44 శాతం రిజర్వేషన్ల కోసం బిజెపి పార్టీ తీర్మానం చేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్కు రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరానికి విచ్చేసిన బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ను పోతుల నాగరాజు నాయకత్వంలోరిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఆర్ ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 3 వ తేదీన బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం జయప్రదం చేసే కార్యక్రమంలో మరియు ఆహ్వాన పత్రాన్ని అందించి కార్యక్రమానికి రావాలని కోరారు. బిజెపిపార్టీలో బీసీల ల రిజర్వేషన్ల పైన జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాలలో వాటా కోసం మీరు కృషి చేయాలని, పార్లమెంట్ లో BC లకు 44% శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్ర క్యాబినెట్ లో తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో RPS జాతీయ ప్రధాన కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్, కడప జిల్లా కన్వీనర్ దేరంగుల ప్రశాంత్, ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్ ఆర్ ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు టి రాజా రమేష్, %దీజ% సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్, నాయకులు కప్పల జమదగ్ని, రాజన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు మంజూరు చేయిస్తాం..




- మంత్రి కొలుసు పార్థసారథి
- స్థానిక ఎమ్మెల్యే అమిలినేని గారు తన స్వంత నిధులతో బీటీపీ కాలువ పనులు చేస్తున్నారు..
- రైతులు అందరూ సహకరిస్తే సాగు, తాగు నీరు అందుతాయి.. ఎమ్మెల్యే అమిలినేని

**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం జులై 30:** లిఅర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేస్తామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి తో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, పార్టీ పరిశీలకుడు నాగేశ్వర్ యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు..లి ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి గారు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరుతో బటన్లు నొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని నేడు ఆ అప్పుల ఊబి నుంచి బయట పడేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, మంత్రి నారా లోకేష్ గారు అనేక దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి ఒక వైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ మరో వైపు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని, గత ఐదేళ్లు రాయలసీమ ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రిగా ఉండి కనీసం తాగు సాగునీరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని, లేకేజీ అవుతున్న గేట్ల మరమ్మత్తులు కూడా చేయించలేదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు కేటాయించారని. త్వరలోనే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటాని హామీ ఇచ్చారు..గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం కారణంగా నీటి ప్రాజెక్ట్ లను నిర్వీర్యం చేశారని అందువల్లే బీటీపీ ప్రాజెక్ట్ కూడా అలానే ఆలస్యం అవుతోందని తన స్వంత నిధులతో బీటీపీ కాలువ పనులు చేస్తున్నారని తెలిపారు.. ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాపిరి దగ్గర వరకు నీళ్లు వస్తున్నా మిగిలిన ఒకటిన్నర కిలోమీటర్ కాలువ తవ్వకపోవడంతో చాపిరి చెరువుకు నీళ్లు రాకుండా ఆగిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు తిరిగి కాలువ పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రైతులు కూడా సహకరిస్తే త్వరలోనే పనులు పూర్తి చేసి చెరువుకు నీళ్లు తీసుకువస్తామన్నారు.. మన ప్రాంతంలో గతంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది లబ్ది దారులకు ఇల్లు రాకుండా పోతున్నాయని వాటిని మంత్రి గారి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి కూడా లబ్ది పొందెల చూస్తామని తెలిపారు..చాపిరి పంచాయతీకి గతంలో ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి నోచుకోలేదని నేడు 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు..ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం, తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి ఇచ్చాం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నాం, అదే నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వబోతున్నామని తెలిపారు.. రాబోవు రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు..

## కొలుసు పార్థసారథి మంత్రికి ఘన స్వాగతం.



**అంకుశం న్యూస్ అనంతపురం జులై 30:** బుధవారం ఉదయం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని కంబదూరు మండలంలో ఉన్న కర్ణాటక సరిహద్దులో జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా గౌరవ రాష్ట్ర గృహనిర్మాణ మరియు ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారికి ఘన స్వాగతం పలికిన ఐ.అండ్.పిఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, హౌసింగ్ పీడీ శైలజ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి మంత్రికి పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం కర్ణాటక సరిహద్దు నుంచి కళ్యాణదుర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంత్రి వెళ్లారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ విజయభాస్కర్, తహసీల్దార్ బాలకిషన్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి దర్శనం ఇకపై ఏ రోజు కా రోజు

- టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి వెల్లడి



**అంకుశం న్యూస్ తిరుమల జూలై 30 :**శ్రీవాణి టికెట్లు దర్శనం లో టీటీడీ మార్పులు తీసుకొచ్చింది ఇకపై శ్రీవారి దర్శనం శ్రీవాణి టికెట్లు ఉన్నవారు ఏరోజుకారోజు దర్శనం చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నమని టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి వెల్లడించారు రేపటి నుంచి1-08-2025(శుక్ర వారం) తారీఖు నుండి 15-08-2025 వ తారీఖు వరకు ఈ నూతన విధానం ప్రయోగాత్మకంగా అమలు శ్రీవాణి దర్శన టికెట్లు ఆఫ్ లైన్(%శీటట శ్రీఱఅవ%) లో పొంది శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం వారి దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. తిరుమలలోని గోకులం సమావేశ మందిరంలో ఆయన శ్రీవాణి దర్శనాలపై బుధవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలోని ముఖ్యాంశాలుః ప్రస్తుత విధానం వలన సదరు శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా మూడు రోజుల సమయం పట్టేది. వారి సౌకర్యార్థమై ఏ రోజు కా రోజు టికెట్ జారీ మరియు దర్శనం కల్పించడం గురించి ప్రయోగాత్మకంగా ఆగస్టు 01 తారీఖు నుండి 15వ తారీఖు వరకు టీటీడీ అమలు చేయనుంది.తిరుమలలో ఉదయం 10 గంటల నుండి మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన టికెట్ల జారీ.టికెట్లను పొందిన శ్రీవాణి భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టింగ్ సమయం.రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి దర్శన టికెట్లు కోటా ఉన్నంతవరకు జారీ.యథావిధిగా తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ.ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా అక్టోబర్ 31వ తేది వరకు ఆన్ లైన్ (%శీఅశ్రీఱఅవ%)లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు యథావిధిగా ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతి.నవంబర్ 1వ తేది నుండి శ్రీవాణి టికెట్లను ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్ టికెట్లు పొందిన భక్తులు సాయంత్రం 4:30 గంటలకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1 ద్వారా శ్రీవారి దర్శనానికి అనుమతి.- భక్తులు ముందుగా కౌంటర్ల వద్దకు చేరుకుని తాము ఇబ్బంది పడకుండా ఉదయం 10 గంటలకు మాత్రమే తిరుమలలోని శ్రీవాణి టికెట్ జారీ చేయు ప్రదేశం వద్దకు చేరుకోవాలని మనవి.ఈ నూతన విధానం తో భక్తులు శీఘ్రంగా అనగా వచ్చిన రోజునే దర్శనం చేసుకునే వెసులుబాటుని గ్రహించ గలరు.

ఈ సమావేశంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవోలు లోకనాథం, వెంకటయ్య, ట్రాన్స్ పోర్ట్ మరియు ఐటీ జీఎం శేషారెడ్డి, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఐటి డిప్యూటీ జి ఎం వెంకటేశ్వర్లు నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఋఋఋ

## చెయ్యి చెయ్యి కలుపుదాం..
## డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం-డాక్టర్ రామగుర్రెడ్డి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 30:** వర్షాకాలంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి అనుకూలంగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని డెంగ్యూ నిర్మూలనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి అన్నారు.డెంగ్యూ నివారణ మాసోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి ఎం పి అసోసియేషన్)తూర్పుగోదావరి జిల్లా అనపర్తి, బిక్కవోలు మండలాల ఆధర్యంలో మండల అధ్యక్షులు వాసంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన ఏరియా ఆసుపత్రి నుండి డెంగ్యూ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని డాక్టర్ తాడి రామగుర్రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం దోమ కాటువల్ల వస్తుందని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, అలాగే ఇంటిముందు నీటి కుంటలు లేకుండా చూసుకోవాలని, దోమల ఆవాసాలను గుర్తించి, రసాయనాలు చల్లి నిర్మూలించాలని సూచించారు. ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఎవరికైన జ్వరం,వొళ్ళునొప్పులు ఎక్కువ ఉన్న,వొంటి పై దద్దుర్లు కనిపించిన వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీలో చూపించుకోవాలని చెప్పినారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మశ్రీ,డాక్టర్ తరుణ్,డాక్టర్ కోటేశ్వరి,డాక్టర్ ప్రవీణ,డాక్టర్ నిర్మలాచారి,మండల కార్యదర్శి ద్వారంపూడి సాయి రామారెడ్డి,కోశాధికారి నీలంశెట్టి శ్రీనివాస్, షేక్ సిలార్ సాహెబ్,పీ.బాలసుబ్రహ్మణ్యం, ఐ. శ్రీనివాస్, కేవీజీవీకే రెడ్డి, కేత సురేష్, నక్కిన రాజు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.